మార్గ సూచికలు లేక తికమక



బ్రాహ్మణ చెరువు సెంటర్లో సెంటర్లో మార్టేరు రోడ్డులో ఉన్న తణుకు రూటులో పొదులు కమ్మేసిన మార్గ సూచిక బోర్డు


బ్రాహ్మణ చెరువు సెంటర్ నుంచి వెలగల వారి పాలెం మీదుగా తణుకు - ఇరగవరం వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు


బ్రాహ్మణ చెరువు నుంచి తాడేపల్లిగూడెం వెళ్లే స్టేట్ హైవే రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన ప్రైవేట్ వ్యాపార ప్రకటన బోర్డులు

- బ్రాహ్మణ చెరువు సెంటర్లో కానరాని ఆర్‌అండ్‌బీ మార్గ సూచికలు
- వీరవాసరం – తణుకు మార్గంలో ఆర్టీసీ బస్సులు నడపాలి

పెనుమంట్ర: మండలంలోని పలు రోడ్ల కూడళ్లకు సమీపంలో మార్గ సూచికలు లేకపోవడంతో వాహనచోదకులు వారు ఏ మార్గంలో వెళ్లాలో తెలియక తికమకకు గురవుతున్నారు. కొందరు డ్రైవర్లు తెలియక ముందుకు వెళ్లి స్థానికులను అడిగి మళ్లీ వెనక్కి రావాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నాలుగు రోడ్లకు కూడలిగా ఉన్న మండలంలోని బ్రాహ్మణ చెరువు సెంటర్లో ఆర్‌అండ్‌బీ అధికారులు మార్టేరు రోడ్డులో మినహా వీరవాసరం, అత్తిలి, ఇరగవరం, తణుకు రోడ్లలో ఎక్కడా మార్గ సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. మార్టేరు రోడ్డులో పాత బోర్డు ఒకటి ఉన్నప్పటికీ అందులో తణుకు, ఇరగవరం రోడ్లను సూచించడంలేదు. మార్టేరు – పెంటపాడు స్టేట్ హైవే రోడ్డుకు ప్రధాన కూడలిగా ఉన్న ఈ సెంటర్లో ఆర్టీసీ డ్రైవర్లు మినహా దురప్రాంతాల నుంచి వచ్చే మిగిలిన అన్ని రకాల వాహన డ్రైవర్లు ఆగి వారు వెళ్లాల్సిన రూటును స్థానికులను అడిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. బ్రాహ్మణ చెరువు సెంటర్ నుంచి మార్టేరు – 8, అత్తిలి – 9, తాడేపల్లిగూడెం – 28, వీరవాసరం – 12, భీమవరం – 25, వెలగల వారి పాలెం మీదుగా ఇరగవరం – 10, తణుకు – 17 కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. నాలుగు వైపులకు వెళ్లేందుకు విశాలమైన ఆర్‌అండ్‌బీ రోడ్డులో ఉన్న ప్రధాన సెంటర్లో మార్గ సూచికలు లేకపోవడంతో వాహనదారులు తికమకుపడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

తాడేపల్లిగూడెం నుంచి ఆచంట సమయానికి రాని అరకొర బస్సులతో బ్రాహ్మణ చెరువు నుంచి వెలగల వారి పాలెం మీదుగా ఇరగవరం, మల్లిపూడి మీదుగా తణుకుటుక ఆర్టీసీ బస్సు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు, విద్యార్థులు ప్రైవేట్ వాహనాలకు అధిక మొత్తం చెల్లించి ప్రయాణం చేయాల్సి వస్తుంది. ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటికీ ఈ ప్రాంత మహిళలకు శ్రీ శక్తి పథకం సద్వినియోగం కావడం లేదు. 2000 సంవత్సరంలో వెలగల వారి పాలెం గ్రామంలో జన్మభూమి సభకు వచ్చిన నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ గ్రామం మీదుగా ఆర్టీసీ బస్సు నడపాలని ఆదేశాలు ఇచ్చినా, అది మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆర్‌అండ్‌బీ రోడ్లకు మార్గ సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

లౌకికవాద పరిరక్షణకు ఏచూరి కృషి



ఆచంటలో సీతారాం ఏచూరికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

పెనుగొండ: దేశంలో రాజ్యాంగ విలువలు, మత సామరస్యం, లౌకిక వాద పరిరక్షణ కోసం తుది శ్వాస విడిచే వరకూ ప్రజల పక్షాన సీపీఎం నాయుడు సీతారాం ఏచూరి పోరాటం చేశారని సీపీఎం ఆచంట మండల కార్యదర్శి పి.మోహనరావు అన్నారు, దక్షిణ భారత కమ్యూనిస్ట్ యోధుడు, సీపీఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం వర్ధంతి సందర్భంగా ఆచంటలో అమర వీరుల భవనంలో ఘనంగా నివాళులర్పించారు. పెనుగొండలో పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులర్పించారు.

పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు

నరసాపురం రూరల్: వైఎస్సార్‌సీపీలో కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు, గౌరవం ఎప్పుడూ ఉంటాయని పార్టీ పాలక మండలి సభ్యుడు పీడీ రాజు అన్నారు. గురువారం నరసాపురం మండలం కంసాలిబేతపూడి గ్రామంలో పార్టీ గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొత్తపల్లి కాశీవిశ్వనాథం, ప్రధాన కార్యదర్శులుగా సాకా శాంతరాజు, కూర్మా జోసెఫ్ కుమార్, కూర్మా శ్యాంబాబు, ప్రధాన కార్యదర్శిగా బెల్లపు నాగరాజు, కార్యదర్శులుగా దిగమర్తి కృష్ణ, పాముల రవి, బందెల రాంబాబు, కొత్తపల్లి నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా కాటిక విక్టర్‌బాబు, పాముల పెద్ద ఏసు, రేలంగి సత్యనారాయణ, కొత్తపల్లి ప్రసాద్, ఉన్నమట్ల ఆశీర్వాదం, మానేపల్లి బాల, తుమ్మాజయరాజు, పాముల రాజేష్ ఎన్నికయ్యారు. యూత్ గ్రామ అధ్యక్షుడిగా కొట్టేటి రవి, రైతు విభాగం అధ్యక్షుడిగా మానేపల్లి రామావతారం, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా కాటికి ఆనందరావు, బీసీ సెల్ అధ్యక్షుడిగా కొత్తపల్లి దేవీ వరప్రసాద్, మేధావుల ఫోరం అధ్యక్షుడిగా బెల్లపు సత్యనారాయణ తదితరులు ఎన్నికయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు ఆదేశాల మేరకు కమిటీల నియామకం చురగ్గా సాగుతుందని పార్టీ మండల అధ్యక్షుడు ఉంగరాల రమేష్‌నాయుడు తెలిపారు. ఎన్నికైన వారిని దొండపాటి వెంకట్, పులపర్తి ప్రతాప్, కడలి రాంబాబు, కంకటాల పెద్దిరాజు, కడలి అబద్ధం, యర్రంశెట్టి తేజ తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా పీడీ రాజు మాట్లాడారు.


కంసాలిబేతపూడి నూతన కమిటీతో వైఎస్సార్‌సీపీ నాయకులు

విజయోత్సవాలు హాస్యాస్పదం


కర్రి గౌరీ సుభాషిణి

పెనుమంట్ర: సూపర్‌సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ విజయోత్సవాలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీసుభాషిణి గురువారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. చంద్రబాబు సూపర్‌సిక్స్‌లో ఏ పథకాలు ఎక్కడ అమలు చేశారో తెలియజేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలకే బీసీలకు పింఛన్లు, ఆడబిడ్డల నిధి కింద ప్రతి నెలా రూ.1500, నిరుద్యోగ భృతి ఇవి సూపర్‌సిక్స్ పథకాలేనా లేక సూపర్ సిక్స్ నుంచి వాటిని తొలగించారా అని ప్రశ్నించారు. సూపర్‌సిక్స్‌లో మిగిలిన పథకాలను కూడా అమలు చేసి విజయోత్సవాలు జరుపుకుంటే బాగుంటుందని, లేకుంటే కూటమి ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆమె పేర్కొన్నారు. నాడు సీఎంగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో పెట్టినవే కాకుండా అదనంగా కూడా పథకాలను అమలు చేశారని గుర్తుచేశారు.

ఎలుకల నిర్మూలనతో లాభసాటి దిగుబడులు

పెనుగొండ: ఎలుకల ప్రభావం దిగుబడలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, సామూహికంగా ఎలుకలను నిర్మూలించడం ద్వారా లాభసాటి దిగుబడులు సాధించవచ్చునని ఆచంట మండల వ్యవసాయాధికారి బి.నాగరాజు అన్నారు. గురువారం ఆచంట మండలంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వరి చేలల్లో ఎలుక బొరియలను గుర్తించి, మట్టితో రైతన్నల చేత పూడ్చివేయించారు. శుక్రవారం తెరచి ఉన్న బొరియలో ఎలుక ఉన్నట్లు గుర్తించి, బ్రోమోడయోలిన్ విషపుఎరను పెట్టి పూడ్చాలన్నారు. దీంతో ఎలుకలను నిర్మూలించవచ్చునన్నారు.

నేడు ఎలుకల మందు పంపిణీ

పెనుమంట్ర: సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పెనుమంట్ర మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, రైతు సేవా కేంద్రాల వద్ద శుక్రవారం ఉచితంగా ఎలుకల మందును పంపిణీ చేయనున్నట్టు మండల వ్యవసాయ అధికారిణి బి.దేవీ స్వరూప తెలిపారు. నూకలతో కలిపిన బ్రోమోడయోలిన్ మందును పంపిణీ చేస్తారని, రైతులు, కౌలు రైతులు వినియోగించుకోవాలని కోరారు.


ఆచంటలో ఎలుక బొరియలను పూడ్చుతున్న రైతులు

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్ : నరసాపురం మండలంలో అన్ని గ్రామాల్లోనూ సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం గురు, శుక్రవారాల్లో నిర్వహిస్తున్నట్టు మండల వ్యవసాయశాఖ అధికారి తెలిపారు. ఇందులో భాగంగా గురువారం పొలం చుట్టూ గట్లపై ఉన్న ఎలుక బొరియలను మట్టితో కప్పి పెట్టాలని, శుక్రవారం తెరిచి ఉన్న ఎలుక బొరియల వద్ద బ్రోమోడైలిన్ 0.25 సిబి మందు పెడితే సామూహికంగా ఎలుకలను నిర్మూలించవచ్చని అన్నారు. గ్రామ పంచాయతీ వారి సహకారంతో నూకలు, నూనె కలిపించి విషపు ఎరను మండలంలోని అందరి రైతులకు శుక్రవారం పంపిణీ చేస్తారని తెలిపారు.

యలమంచిలి మండలంలో..

యలమంచిలి: రైతులు తమ పొలం గట్ల వెంబడి మందు పెట్టి ఎలుకలను నివారించేందుకు శుక్రవారం రైతులకు ఎలుకల నివారణ మందు (బ్రోమోడయోలిన్) పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి దుంగా బాల త్రిపుర సుందరి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉన్న అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద ఈ మందును ఉచితంగా అందజేస్తామని తెలిపారు.

ఘనంగా అద్దేపల్లి సర్వేశెట్టి జయంతి

నరసాపురం రూరల్: పద్మశ్రీ అద్దేపల్లి సర్వేశెట్టి 119వ జయంతిని ఆయన అభిమానులు, ప్రముఖులు ఘనంగా నిర్వహించారు. గురువారం కళాశాల సమీపంలోని సర్వేశెట్టి కాంస్య విగ్రహానికి ఆర్యవైశ్య ప్రముఖుడు కోట్ల వెంకట రామ్ కుమార్, బహుజన కులాల రాష్ట్ర నాయకులు చింతపల్లి గురు ప్రసాద్‌లు పూలమాలలు వేశారు. కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి వారు మాట్లాడారు. మహిళోద్ధరణకు సర్వేశెట్టి ఎన్నో విద్యాసంస్థలను స్థాపించారన్నారు. అయితే కళాశాల ప్రస్తుత పాలక వర్గం, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ సభ్యులు వైఎస్సార్‌సీపీ పాలకమండలి సభ్యులు పీడీరాజు, సీపీఎం నాయకులు త్రిమూర్తులు, బిళ్ల బ్రదర్స్, కొండవీటి త్రినాథ్, జేవీఆర్, నిప్పులేటి సత్యనారాయణ, బోణం సత్యనారాయణ, శిరిగినీడి వెంకన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.


సర్వేశెట్టి జయంతి కార్యక్రమంలో అఖిలపక్షం సభ్యులు

స్వర్ణాంధ్రలో ముగిసిన టెక్నికల్ ఫెస్ట్

నరసాపురం రూరల్: సీతారాంపురంలోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ఉత్కర్ష 2025 జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్, 24 గంటల హ్యాకతాన్ గురువారంతో ముగిసింది. నాలుగు రాష్ట్రాలకు చెందిన 435 మంది విద్యార్థులు 113 బృందాలుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథి బోధ్ బ్రిడ్జ్ ఎడ్యుకేషనల్ సర్వీస్ సీఈఓ, కో ఫౌండర్ కొండవీటి బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు నాలుగేళ్లపాటు ఇష్టపడి, కష్టపడి చదివితే భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదుగుతారని వివరించారు. జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్‌లో భాగంగా హ్యాకతాన్ బహుమతిగా రూ.75,000, టెక్నికల్, నాన్ టెక్నికల్ బహుమతిగా రూ.90,000 అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కేవీ సత్యనారాయణ, కోశాధికారి వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.గోపీచంద్, ఐటీ డిపార్ట్మెంట్ హెచ్‌వోడీ ఆర్‌వీవీఎస్‌వీ ప్రసాద్, టెక్నికల్ ఫెస్ట్ కన్వీనర్ ఆర్ ఉమారుణాదేవి, కో కన్వీనర్ సీహెచ్ ప్రవీణ్, హ్యాకతాన్ కోఆర్డినేటర్ కె.రాజా, కో కోఆర్డినేటర్ సీహెచ్‌ఆర్‌కే రాజు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న స్వర్ణాంధ్ర యాజమాన్యం, అధ్యాపకులు

ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

నరసాపురం రూరల్: ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయించుకోవాల్సిన బాధ్యత ఉపాధి కూలీలదేనని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కవురు పెద్దిరాజు అన్నారు. గురువారం నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నరసాపురం మండల రెండో మహాసభ నిర్వహించారు. తొలుత సంఘ పతాకాన్ని దొంగ భాస్కరరావు ఆవిష్కరించారు. అనంతరం సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా పోతా బత్తుల మణి కుమారి, గుబ్బల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా గుత్తుల లక్ష్మి, పిట్టా రాంబాబు, సహాయ కార్యదర్శిగా కట్టా మహాలక్ష్మి మరో 11 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు. మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జల్లి రామ్మోహన్ రావు, సీఐటీయూ జిల్లా నాయకులు ఎం త్రిమూర్తులు, మహిళా సంఘం నాయకులు కొరు లక్ష్మి, కౌలు రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పి.కామేశ్వర రావు, కొరు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి

చాంబర్స్ కళాశాలకు ఐఎస్ఓ గుర్తింపు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక చాంబర్స్ డిగ్రీ అండ్ పిజి కళాశాలకు అంతర్జాతీయ స్టాండర్స్ ఆర్గనైజేషన్ (ఐఎస్ఓ) గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఐఎస్ఓ సర్టిఫికేషన్ కన్సల్‌టేషన్ సంస్థ అయిన ఎస్‌బీపీ కన్సల్టెన్సీ ప్రతినిధి కె.రామలక్ష్మి చేతులు మీదుగా సర్టిఫికెట్‌ను కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహరావు అందుకున్నారు. ఈ సందర్భంగా రామలక్ష్మి మాట్లాడుతూ కళాశాలలో జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన, ఆన్‌లైన్ ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్, ఎమర్జింగ్ కోర్సులు, ఆధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు, అధ్యాపకులు, ఆధునిక విద్యాబోధనలు వంటి అనేక సదుపాయాలు కల్పన ప్రాతిపదికన కళాశాలకు ఐఎస్ఓ గుర్తింపు లభించిందన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కేవీ సీతారామరాజు, ట్రెజరర్ ఆర్ ప్రవీణ్‌భాను, ఏబీఎస్ మూర్తి, ఎన్ సీతారామారావు, తదితరులు పాల్గొన్నారు.


రామలక్ష్మి నుంచి ఐఎస్ఓ సర్టిఫికెట్ అందుకుంటున్న చైర్మన్ తదితరులు

జగనన్న కాలనీలో అన్నసమారాధన


మార్టేరు జగనన్న కాలనీలో అన్నసమారాధన

పెనుమంట్ర: మార్టేరు జగనన్న కాలనీలో ఈ ఏడాది నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ విఘ్నరాజా గణపతి కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి భారీ అనుసమారాధన నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ కర్రి వేణుబాబు తదితర తన గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు కలిసి జగనన్న కాలనీలో తొలిసారిగా గణపతి నవరాత్రి వేడుకలను ప్రారంభించారు. తొమ్మిది రోజులపాటు శ్రీ విఘ్నరాజా గణపతికి ప్రత్యేక పూజలు, అనంతరం గ్రామోత్సవం నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం రాత్రి అన్నదానం చేశారు.

గాంధీ బొమ్మల సెంటర్ వద్ద..

పెనుగొండ: వినాయక చవితి వేడుకలు ముగియడంతో స్థానిక గాంధీ బొమ్మల సెంటర్‌లో గురువారం రాత్రి భారీ అన్న సమారాధన నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు పూజలందుకొన్న గణపతిని శనివారం చంద్రగ్రహణంకు ముందుగానే వైభవంగా నిమజ్జనం చేశారు. అనంతరం, గురువారం రాత్రి వేలాది మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పితాని తనయుడు వెంకట్, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మర్యాదపూర్వక కలయిక


ప్రసాదరాజును కలిసిన చిట్టిబాబు

పాలకొల్లు సెంట్రల్: వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన మామిడిశెట్టి చిట్టిబాబు పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజును నరసాపురంలో ఆయన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పూలమొక్క అందజేసి, శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు జోగాడ ఉమామహేశ్వరరావు, వీరా మల్లిఖార్జునుడు, దేవ రాజేష్, దొంగ జ్యోతిబసు, దొంగ కత్తర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం ఆర్ఐగా సురేఖ


భాస్కర్ల సురేఖ

నరసాపురం రూరల్: నరసాపురం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా భాస్కర్ల సురేఖ గురువారం బాధ్యతలు చేపట్టారు. నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఆమె పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. తహసీల్దార్ అయితం సత్యనారాయణను ఆమె కలిశారు. రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు ఆర్ఐకు శుభాకాంక్షలు తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సురేఖ అన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్ష


వెంప రోడ్డు కోసం రిలేదీక్షలు చేస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: మొగల్తూరు మండలం వెంప – మొగల్తూరు రహదారి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ అఖిల పక్షం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం మూడో రోజుకు చేరింది. ఐక్యవేదిక కన్వీనర్ యడ్ల చిట్టిబాబు మాట్లాడుతూ వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

ఉద్యోగుల వినతి


వినతి పత్రం అందిస్తున్న సచివాలయ ఉద్యోగులు


పెనుగొండ: ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలోనూ, ప్రభుత్వ నిర్వహించే సర్వేలలోనూ సచివాలయ ఉద్యోగులు సహకరించాలని ఆచంట ఎంపీడీఓ బి కృష్ణమోహన్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆచంట ఎంపీడీఓ కార్యాలయంలో పలు సర్వేల పురోగతిపై సచివాలయ ఉద్యోగులతో సమీక్షా సమావేశంలో నిర్వహించారు. సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకరించాలంటూ మండల సచివాలయ ఉద్యోగులు ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డెప్యూటీ ఎంపీడీఓ కె.బులి సూరన్న, పరిపాలనాధికారి బాబ్జీలు పాల్గొన్నారు.

హైస్కూల్లో పుస్తకాల పంపిణీ


పుస్తకాలు పంపిణీలో చేస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక బీవీఆర్ఎం బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత, అద్దేపల్లి గంగరాజు సత్రం ఫౌండర్ మెంబర్ ఏ మోహన్‌దాస్ మాట్లాడుతూ 600 మంది విద్యార్థినులకు రూ.18 వేలు విలువ చేసే పుస్తకాలను అందించామన్నారు. ప్రధానోపాధ్యాయుడు వై ప్రభాకరశాస్త్రి, శ్రీఖాకొల్లు వెంకటేశ్వరరావు, గాది వెంకన్న, టి సత్యనారాయణ, కబర్ది తదితరులు పాల్గొన్నారు.

ద్వాదశ జ్యోతిర్లింగార్చన


తెలంగాణ వాసుల ద్వాదశ జ్యోతిర్లింగార్చన

పెనుగొండ: స్థానిక వాసవీ శాంతి ధాంలో గురువారం తెలంగాణ వాసులు ద్వాదశ జ్యోతిర్లింగార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత గోపూజ, ధ్వజారోహణ చేశారు. మరకత శిల వాసవీ మాతకు అర్చనలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం దంపతుల పూజలు చేశారు. 102 అడుగుల రుషీ గోత్ర మందిరంలోని 92 అడుగుల వాసవీ మాత పంచలోహ విగ్రహాన్ని దర్శించుకొన్నారు. పిరమిడ్‌లో ద్వాదశ క్షేత్రాల నుంచి తీసుకు వచ్చి ప్రతిష్ఠించిన ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకొని, నగరేశ్వరునికి, ద్వాదశ జ్యోతిర్లింగాలకు స్వయంగా అభిషేకంలు చేశారు.

నేడు మండల పరిషత్ సమావేశం

నరసాపురం రూరల్: నరసాపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మైలాబత్తుల సోని అధ్యక్షతన శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ వీరభద్రరావు తెలిపారు. అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లంతా హాజరు కావాలని పేర్కొన్నారు.

పింఛన్‌ను పునరుద్ధరించాలి

నరసాపురం రూరల్: 2003 నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన ఉద్యోగులు అందరికీ పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని నాయకులు డిమాండ్ చేశారు. పాత పింఛన్ సాధనకు రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు ఉద్యోగులు గురువారం నల్లబ్యాడ్జిలు ధరించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ అయితం సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులు శ్యాంసన్, గోపి, ప్రకాష్, గంటా మురళి తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన


సదస్సులో పాల్గొన్న ఐసీడీఎస్ అధికారిణి

పాలకొల్లు సెంట్రల్: మహిళలు, బాలికలు భద్రతకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం ఉమా అన్నారు. స్థానిక అచ్చుగట్లపాలెంలో మిషన్ శక్తి సంకల్ప్‌లో భాగంగా 10 రోజుల అవగాహన సదస్సులో భాగంగా గురువారం పోక్సో యాక్ట్, పోష్ యాక్ట్‌లపై అవగాహన కల్పించారు. ఉమా మాట్లాడుతూ మహిళలు తమకున్న చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. మహిళలు, కిషోర్ బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో కిషోర్ బాలికలు, అంగన్‌వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి, సుజాత, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

కుస్తీ పోటీలకు గురుకుల విద్యార్థులు

నరసాపురం రూరల్: రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు నరసాపురం మండలం ఎల్బీచర్ల ఎస్సీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఇద్దరు ఎంపికయ్యారు. గురువారం ఏలూరు జిల్లా పెదవేగిలో జరిగిన జిల్లా స్థాయి కుస్తీ పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎం గోపీచంద్, వై మహిమారాజులు ఎంపికయినట్టు ప్రిన్సిపాల్ ఎం శ్యాంప్రసాద్‌లు తెలిపారు. వీరిని ఉపాధ్యాయులు, సిబ్బంది, సహచర విద్యార్థులు అభినందించారు.